# అమెరికా అధ్యక్ష ఎన్నికలు – ఫలితాలు, విశేషాలు

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించాడు. 538 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లకు అధ్యక్ష పదవి చేపట్టే 270 ఓట్లు సాధించాడు. నాలుగేళ్లకు ఒకసారి అమెరికా ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నికలు నవంబర్ 5న జరిగాయి.

- అమెరికా అధ్యక్షుడిగా పని చేసి, తరువాతి ఎన్నికల్లో ఓడిపోయి మరో పర్యాయం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం 131 ఏళ్ల తరువాత ఇదే తొలిసారి. గతంలో ఈ రికార్డు గ్రోవర్ క్లీవ్‌ల్యాండ్ పేరిట ఉంది. క్లీవ్‌ల్యాండ్ 1884లో గెలిచి 22వ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. 1888లో ఓడిపోయి, 1892లో రెండోసారి 24వ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.

**పోటీపడిన అభ్యర్థులు**

- కమలా హ్యారిస్– డెమోక్రటిక్ పార్టీ
- డొనాల్డ్ ట్రంప్– రిపబ్లికన్ పార్టీ
- చేస్ ఒలివర్– లిబర్టేరియన్ పార్టీ
- జిల్ స్టెయిన్– గ్రీన్ పార్టీ
- రాబర్ట్ ఎఫ్ కెనడీ జూనియర్– స్వతంత్ర అభ్యర్థి

**నిబంధనలు**

- దేశాధ్యక్ష పదవిని రెండు సార్లకు మించి చేపట్టడానికి వీల్లేదు.
- ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ మాత్రమే రెండో ప్రపంచ యుద్ధం లాంటి కారణాల వల్ల నాలుగు సార్లు (1932, 1936, 1940, 1944) అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
- ప్రతినిధుల సభకు 9 మంది భారతీయులు పోటీ చేయగా ఆరుగురు ఎన్నికయ్యారు.
  1) శ్రీతానేంద్ర– మిచిగాన్
  2) రాజా కృష్ణమూర్తి– ఇల్లినాయిస్
  3) రో ఖన్నా– కాలిఫోర్నియా
  4) డాక్టర్ అమిబెరా– కాలిఫోర్నియా
  5) సుహాస్ సుబ్రమణ్యం– వర్జీనియా (వర్జీనియా నుంచి ఎన్నికైన తొలి భారతీయుడు)
  6) ప్రమీలా జయపాల్– వాషింగ్టన్
- అమిష్ షా, ప్రశాంత్ రెడ్డి, రాకేశ్ మోహన్ ఓడిపోయారు.

| ఫలితాలు | | |
|---|---|---|
| అభ్యర్థి | ట్రంప్ | కమలా హారిస్ |
| గుర్తు | ఏనుగు | గాడిద |
| పార్టీ | రిపబ్లికన్ | డెమోక్రటిక్ |
| ఎలక్టోరల్ ఓట్లు | 312 | 226 |
| పాపులర్ ఓట్లు | 7,45,32,699 | 7,08,56,199 |
| సెనెట్ | 52 | 47 |
| ప్రతినిధుల సభ | 216 | 209 |

### వరుసగా రెండుసార్లు అధ్యక్ష పదవి చేపట్టిన వారు



- జార్జి వాషింగ్టన్ (1789, 1792)
- థామస్ జెఫర్‌సన్ (1800, 1804)
- జేమ్స్ మాడిసన్ (1808, 1812)
- జేమ్స్ మోన్రో (1816, 1820)
- ఆండ్రూ జాక్సన్ (1828, 1832)
- అబ్రహం లింకన్ (1860, 1864)
- యులిసెస్ గ్రాంట్ (1868, 1872)
- విలియం మెక్ కిన్లీ (1896, 1900)
- ఉడ్రోవిల్సన్ (1912, 1916)
- డ్వైట్ ఐసన్ హోవర్ (1952, 1956)
- రిచర్డ్ నిక్సన్ (1968, 1972)
- రొనాల్డ్ రీగన్ (1980, 1984)
- బిల్ క్లింటన్ (1992, 1996)
- జార్జ్ డబ్ల్యూ బుష్ (2000, 2004)
- బరాక్ ఒబామా (2008, 2012)

**విశేషాలు**

- 20 ఏళ్ల తర్వాత ఎలక్టోరల్ ఓట్లతో పాటు పాపులర్ ఓట్లలోనూ ఆధిక్యం సాధించిన రిపబ్లికన్ అధ్యక్షుడిగా ట్రంప్ నిలిచాడు. 2004లో జార్జి డబ్ల్యూ బుష్ రెండింటిలోనూ ఆధిక్యం సాధించాడు.
- 2016, 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పక్షాన నిలిచిన ఏకైక స్వింగ్ రాష్ట్రం నార్త్ కరోలినా.
- అమెరికా చరిత్రలో అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన అత్యంత వృద్ధుడు (78 ఏళ్లు) డొనాల్డ్ ట్రంప్.
- ట్రంప్ ఫ్లోరిడాలో ఓటు వేశారు. జో బైడెన్ తన స్వస్థలం డెలావర్‌లో ఓటు వేశారు. కమలా హ్యారిస్ పోస్టల్ బ్యాలెట్ ఓటు వేశారు.
- తొలి ఫలితం న్యూహ్యాంప్‌షైర్‌లోని డిక్స్‌విల్లే నాచ్‌లో వెలువడింది. కమలా హ్యారిస్‌కు మూడు, ట్రంప్‌నకు మూడు ఓట్లు వచ్చాయి.
- కౌంటింగ్ జరిగిన చివరి రాష్ట్రం అరిజోనాలో ట్రంప్ గెలిచాడు. అక్కడి 11 ఓట్లు ట్రంప్‌కే దక్కాయి. దీంతో మొత్తం 7 స్వింగ్ రాష్ట్రాల్లో ట్రంప్ సంపూర్ణ విజయం సాధించాడు.
- అమెరికా అధ్యక్షుడిని ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. అందులో 538 ఓట్లుంటాయి. వాటిలో కనీసం 270 సాధించిన వారే అధ్యక్షుడవుతారు.
- డెలావర్ నుంచి డెమోక్రటిక్ అభ్యర్థి మైక్ బ్రెడ్ విజయం సాధించాడు. దీంతో కాంగ్రెస్‌కు ఎన్నికైన తొలి ట్రాన్స్ జెండర్ అతడు.

**జనవరిలో ప్రమాణం**

- అమెరికాలో ఎన్నికలు జరిగిన 11 వారాల తర్వాత అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేస్తాడు.
- ఎలక్టోరల్ కాలేజీ ఓట్లను 2025, జనవరి 6న అమెరికా పార్లమెంట్‌లోని దిగువ సభ (ప్రతినిధుల సభ)లో లెక్కిస్తారు. అమెరికా 47వ అధ్యక్షుడు 2025, జనవరి 20న ప్రమాణ స్వీకారం చేస్తాడు.
- అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ వ్యవహరించనున్నారు. ఇతడి భార్య ఉష చిలుకూరి తెలుగమ్మాయి. ఈమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాలోని ఉయ్యూరు మండలంలోని సాయిపురం.

**మూడు రకాల రాష్ట్రాలు**

- పార్టీల అనుకూల, ప్రతికూల, తటస్థ రాష్ట్రాలు అని మూడు రకాలుగా విభజించారు. అవి రెడ్, బ్లూ, స్వింగ్.
- 1980 నుంచి రిపబ్లికన్లు విజయం సాధిస్తూ వచ్చిన రాష్ట్రాలను రెడ్ స్టేట్స్, 1992 నుంచి డెమోక్రాట్లకు కంచుకోటలుగా ఉన్న వాటిని బ్లూ స్టేట్స్ అని పిలుస్తారు. ఓటర్లు ఏ పార్టీకి మద్దతిస్తారనే అంచనాకు అందని రాష్ట్రాలను స్వింగ్ స్టేట్స్ అంటారు.




**పోటీ పరీక్షల ప్రత్యేకం**
**కరెంట్ అఫైర్స్**

- అమెరికా కాంగ్రెస్‌లో రెండు సభలుంటాయి. ఎగువ సభను సెనెట్ అని, దిగువ సభను హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్ (ప్రతినిధుల సభ) అని అంటారు.
- అమెరికాలో 50 రాష్ట్రాలు ఉన్నాయి. సెనెట్‌లో రాష్ట్రానికి ఇద్దరు చొప్పున 100 మంది సభ్యులుంటారు. ప్రతి రెండేళ్లకు మూడోవంతు మంది రిటైరవుతుంటారు. ఈసారి 34 స్థానాలకు ఎన్నికలు జరిగాయి.
- ప్రతినిధుల సభలో 435 మంది ఓటు హక్కు ఉన్న సభ్యులుంటారు. వీరు ఆ రాష్ట్రాల్లోని జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారు. అంటే జిల్లాల ఓటర్లు వీరిని ఎన్నుకొంటారు. వీరి పదవీకాలం రెండేళ్లు. రెండేళ్లకు ఒకసారి ఈ సభకు ఎన్నికలు జరుగుతాయి.

**ఎలక్టోరల్ సీట్లు**

- రాష్ట్రాల్లోని జనాభా ఆధారంగా ఒక్కో రాష్ట్రానికి ఒక్కోలా ఎలక్టోరల్ స్థానాలు ఉంటాయి.
- ఉదాహరణకు కాలిఫోర్నియాకు అత్యధికంగా 54, టెక్సాస్‌కు 40 ఎలక్టోరల్ సీట్లు ఉండగా.. తక్కువ జనాభా గల వయోమింగ్‌కు మూడు సీట్లు ఉన్నాయి.
- మైన్, నెబ్రాస్కా రాష్ట్రాలు మాత్రం దామాషా పద్ధతిలో కేటాయిస్తారు.
- ఉదాహరణకు కాలిఫోర్నియాకు 54 ఎలక్టోరల్ ఓట్లు ఉన్నాయి. అక్కడ ఎవరికైతే సగం కంటే ఎక్కువగా (50.1శాతం) ఓట్లు వస్తే ఆ రాష్ట్రానికి చెందిన 54 ఎలక్టోరల్ ఓట్లు గంపగుత్తగా ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థికి పడతాయి.
- ఓట్లు సమానంగా అంటే ఎలక్టోరల్ కాలేజీలో ఇద్దరికి 269 చొప్పున ఓట్లు వస్తే అధ్యక్షుడిని కాంగ్రెస్‌లోని దిగువ ప్రతినిధుల సభ, ఉపాధ్యక్షుడిని ఎగువ సభ (సెనెట్) ఎన్నుకొంటుంది.

**ట్రంప్ ఆధిక్య రాష్ట్రాలు (31)**

- మోంటానా, ఐడాహో, హ్యోమింగ్, ఉటా, నార్త్ డకోటా, సౌత్ డకోటా, నెబ్రాస్కా, కాన్సాస్, ఓక్లహామా, టెక్సాస్, అయోవా, మిస్సోరి, ఆర్కాన్సస్, లూసియానా, ఇండియానా, కెంటకీ, టెన్నెసీ, మిసిసిపి, అలబామా, ఫ్లోరిడా, జార్జియా, సౌత్ కరోలినా, నార్త్ కరోలినా, వెస్ట్ వర్జీనియా, ఒహాయో, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్, అలస్కా, అరిజోనా, నెవడా, మిషిగన్.

**హ్యారిస్ ఆధిక్యంలో ఉన్న రాష్ట్రాలు (19)**

- వాషింగ్టన్, ఒరేగాన్, కాలిఫోర్నియా, కొలరాడో, న్యూ మెక్సికో, మిన్నెసోటా, ఇల్లినాయిస్, వర్జీనియా, మేరీలాండ్, డెలావర్, న్యూజెర్సీ, న్యూయార్క్, డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా, కనెక్టికట్, మసాచుసెట్స్, రోడ్ ఐలాండ్, న్యూ హ్యాంప్‌షైర్, వెర్మాంట్, మైన్.

**స్వింగ్ రాష్ట్రాలు (9)**

- స్వింగ్ రాష్ట్రాలు పెన్సిల్వేనియా, జార్జియా, విస్కాన్సిన్, మిషిగన్, నార్త్‌కరోలినా, అరిజోనా, నెవడాలో ట్రంప్ ఆధిక్యం సాధించాడు. ఈ 7 స్వింగ్ రాష్ట్రాల్లో ఉన్న 93 ఎలక్టోరల్ ఓట్లన్నీ డొనాల్డ్ ట్రంప్‌కే వచ్చాయి. గత ఎన్నికల్లో ట్రంప్ ఒక రాష్ట్రంలో మాత్రమే గెలిచాడు.

**జీత భత్యాలు**

- అమెరికా అధ్యక్షుడి వేతనం ఏడాదికి 4 లక్షల డాలర్లు. ఇండియన్ కరెన్సీలో దాదాపు రూ.3.36 కోట్లు. అంటే నెలకు రూ.28 లక్షలు. దీంతో పాటు విధి నిర్వహణకు మరో 50 వేల డాలర్లు అందుకుంటారు.
- పదవీ విరమణ తర్వాత 2.30 లక్షల డాలర్లు అంటే రూ.1.93 కోట్ల వార్షిక పెన్షన్ అందుతుంది. ప్రయాణ భత్యాలు, కోరుకున్న చోట నివాసం, సిబ్బంది వంటి సదుపాయాలు కూడా ఉంటాయి.

**సౌకర్యాలు**

- అమెరికా అధ్యక్షుడికి శ్వేతసౌధం కాకుండా బ్లెయిర్ హౌస్ అనే అతిథి గృహం ఉంటుంది. ఇది శ్వేత సౌధం కంటే చాలా పెద్దది. ఇందులో 119 గదులు, అతిథుల కోసం 20 బెడ్ రూంలు, 35 బాత్ రూంలు, 4 డైనింగ్ హాళ్లు, జిమ్, సెలూన్ ఉన్నాయి.
- క్యాంప్ డేవిడ్ అనే పర్వత విడిది కేంద్రం కూడా ఉంటుంది. దీన్ని దౌత్యపరమైన చర్చల కోసం ఎక్కువగా వినియోగిస్తుంటారు.
- అమెరికా అధ్యక్షుడు ఎక్కడికి వెళ్లాలన్న విలాసవంతమైన, అత్యున్నతమైన భద్రతతో కూడిన ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం ఉంటుంది.
- ప్రపంచంలో అత్యంత భద్రతతో కూడిన 'బీస్ట్' కారును అమెరికా అధ్యక్షుడి ప్రయాణానికి వినియోగిస్తారు.

**గవర్నర్ల ఎన్నికల్లో**

- మొత్తం 50 రాష్ట్రాల్లోని 11 రాష్ట్రాల గవర్నర్లకు ఎన్నికలు నిర్వహించగా ఎనిమిదింటిని రిపబ్లికన్లు గెలిచారు. దీంతో రిపబ్లికన్ల గవర్నర్ల సంఖ్య 27కు చేరింది. ఇందులో 19 రాష్ట్రాలు గతంలోనివే. డెమోక్రాట్లు 3 రాష్ట్రాల్లో గెలిచారు. వారికి గతంలో 20 రాష్ట్రాలున్నాయి. దీంతో మొత్తం డెమాక్రాట్ల గవర్నర్లున్న రాష్ట్రాలు 23కు చేరాయి.

**ట్రంప్**

- ట్రంప్ అసలు పేరు డొనాల్డ్ జార్జ్ ట్రంప్. 1946, జూన్ 14న న్యూయార్క్‌లోని క్వీన్స్‌లో ఫ్రెడ్ ట్రంప్, మేరీ అన్నే మెక్‌లియాడ్ ట్రంప్ దంపతులకు జన్మించాడు. మొత్తం ఐదుగురు సంతానంలో ట్రంప్ నాలుగోవాడు. మూడు వివాహాలు చేసుకున్నాడు. మొదట చెక్ రిపబ్లిక్‌కు చెందిన మోడల్ ఇవానా, తర్వాత సినీ నటి మార్లా మాపిల్స్, ఆ తర్వాత స్లొవేనియా మోడల్ మెలానియాను వివాహం చేసుకున్నాడు. అతడికి ముగ్గురు భార్యల వల్ల ఐదుగురు సంతానం ఉన్నారు. ట్రంప్ 1980 దశకంలో రాజకీయంలోకి ప్రవేశించి రిపబ్లికన్ పార్టీలో చేరాడు.

**జేడీ వాన్స్**



- జేడీ వాన్స్ పూర్తి పేరు జేమ్స్ డేవిడ్ వాన్స్. 1984, ఆగస్ట్ 2న ఒహియోలోని మిడిల్ టౌన్‌లో జన్మించాడు. 17 ఏళ్ల వయస్సులో ఒక సరుకుల దుకాణంలో క్యాషియర్‌గా పని చేశాడు. 2003లో అమెరికా మెరైన్ కార్ప్స్‌లో చేరి మిలిటరీ జర్నలిస్ట్‌గా పని చేశాడు. 2005లో ఇరాక్‌లో అమెరికా సైన్యం సహాయక విభాగంలో పని చేశాడు.
- యేల్ యూనివర్సిటీలో లా పూర్తి చేసి కొంత కాలం న్యాయవాదిగా న్యాయసేవల సంస్థలో పని చేశాడు.
- 2016లో ట్రంప్‌ను 'అమెరికా హిట్లర్' అని విమర్శలు చేశాడు. తర్వాత క్షమాపణలు చెప్పాడు. 2021లో రాజకీయాల్లోకి వచ్చాడు.
- 2022లో డెమోక్రటిక్ అభ్యర్థి టిమ్ రేయాన్‌ను ఓడించి తొలిసారి ఒహియో సెనెటర్ అయ్యాడు.
- పదవీ కాలంలో మరణించిన అమెరికన్ తొలి అధ్యక్షుడు, అతి స్వల్ప కాలం (ఒక నెల) పని చేసినది– విలియం హ్యారిసన్
- పదవీ కాలంలో మరణించిన రెండో వ్యక్తి– జాకరీ టేలర్

అనంతారపు కృష్ణయ్య,
డైరెక్టర్,
శ్రీసాయి కోచింగ్ సెంటర్,
కోదాడ,
9948750605



### విద్య, ఉద్యోగ సమాచారం

#### ఎస్‌బీఐలో....

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 25
- **పోస్టులు:** హెడ్ (ప్రొడక్ట్, ఇన్వెస్ట్‌మెంట్, రీసెర్చ్), జోనల్ హెడ్, రీజినల్ హెడ్, ఆర్ఎం–టీఎం లీడ్, సీఆర్‌టీ
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 17
- **వెబ్‌సైట్:** https://bank.sbi/web/careers

#### ఐఐఎఫ్ఎంలో...

**కేంద్ర పర్యావరణ శాఖ పరిధిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ (ఐఐఎఫ్ఎం)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** జూనియర్ అసిస్టెంట్, గ్రేడ్–2 స్టెనోగ్రాఫర్, డిప్యూటీ మేనేజర్, మేనేజర్, గ్రేడ్–1 అసిస్టెంట్ తదితరాలు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 25
- **వెబ్‌సైట్:** www.iifm.ac.in

#### ఐఐపీఆర్‌లో...

**కాన్పూర్‌లోని ఐసీఏఆర్–ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పల్సెస్ రీసెర్చ్ (ఐఐపీఆర్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అసిస్టెంట్, ఫీల్డ్ హెల్పర్, జేఆర్ఎఫ్, యంగ్ ప్రొఫెషనల్
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో ఇంటర్, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి.
- **ఇంటర్వ్యూ తేదీ:** నవంబర్ 30 –డిసెంబర్ 3 వరకు
- **వెబ్‌సైట్:** https://iipr.icar.gov.in

#### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# కేంద్ర మంత్రి మండలి అధికార పరిధి, పదవీకాలం?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**పాలిటీ బిట్స్**



1. **దేశంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పద్ధతికి సంబంధించి సరికానిది?**
   1) రాష్ట్రపతి నామమాత్రపు అధికారి
   2) ప్రధాని నిజమైన అధికారి
   3) లోక్‌సభకు సమష్టి బాధ్యత
   4) భారత్ పరిపాలనలో న్యాయవ్యవస్థ అత్యున్నత అధికారం కలిగి ఉంది
2. **పార్లమెంటరీ తరహా ప్రభుత్వంలో ఎవరిని నిజమైన కార్యనిర్వాహకుడిగా పేర్కొంటారు?**
   1) రాష్ట్రపతి
   2) ప్రధాన న్యాయమూర్తి
   3) ప్రధానమంత్రి
   4) లోక్‌సభ స్పీకర్
3. **పాలనలో సమష్టి బాధ్యత అనే భావనకు సంబంధించి కింది వాటిలో సరైనది?**
   1) ప్రభుత్వ నిర్ణయాలకు ప్రధాని బాధ్యత
   2) మంత్రి తన శాఖకు బాధ్యుడు
   3) క్యాబినెట్ మంత్రులు పార్లమెంటుకు బాధ్యత
   4) మంత్రి మండలి లోక్‌సభకు బాధ్యత
4. **కేంద్ర మంత్రి మండలి అధికార పరిధి పదవీకాలం?**
   1) లోక్‌సభ విశ్వాసం ఉన్నంతవరకు
   2) రాష్ట్రపతి కోరిక మేరకు
   3) పార్లమెంటు విశ్వాసం ఉన్నంతవరకు
   4) లోక్‌సభ, రాజ్యసభ విశ్వాసం ఉన్నంతవరకు
5. **పార్లమెంటరీ తరహా ప్రభుత్వ లక్షణం కానిది?**
   ఎ. ద్వంద్వ కార్యనిర్వాహక అధికారులు
   బి. అస్థిర ప్రభుత్వం
   సి. సామూహికంగా బాధ్యత వహించారు
   డి. స్థిర పదవీ కాలం
   సరైన సమాధానం ఎంచుకోండి.
   1) ఎ, బి  2) బి, సి, డి
   3) సి, డి  4) పైవన్నీ
6. **క్యాబినెట్ అనే పదం అర్థం ఏమిటి?**
   1) మంత్రి మండలి
   2) సీనియర్ మంత్రులు
   3) రాష్ట్రపతి నియమించిన మంత్రులు
   4) ప్రధాని సూచించిన వ్యక్తులు
7. **సమాఖ్య నిర్మాణానికి సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.**
   ఎ. అధికారాల కఠిన విభజన
   బి. కేంద్ర ప్రభుత్వం అవశేష అధికారాలను కలిగి ఉంది
   సి. భారత రాజ్యాంగం ద్వంద్వ ప్రభుత్వ వ్యవస్థను అందిస్తుంది
   **పై స్టేట్‌మెంట్లలో సరైనవి?**
   1) ఒకటి  2) రెండు
   3) పైవన్నీ  4) ఏదీకాదు
8. **భారత సమాఖ్య వ్యవస్థకు సంబంధించి కింది ప్రకటనలను పరిశీలించండి.**
   ఎ. ఫెడరేషన్ పదం వాడారు
   బి. ఫెడరేషన్ నిర్వచనం ఉంది
   సి. బలమైన కేంద్రం
   డి. ఏకీకృత లక్షణాలున్న విధానం
   **పై స్టేట్‌మెంట్లలో సరికానివి ఏవి?**
   1) ఎ, బి, సి  2) ఎ, సి, డి
   3) ఎ, బి  4) సి, డి
9. **అధికారాల పంపిణీకి సంబంధించి కింది వాటిని పరిశీలించండి.**
   ఎ. కేంద్ర జాబితా – జాతీయ ప్రాముఖ్య అంశాలు
   బి. రాష్ట్ర జాబితా – ప్రాంతీయ ప్రాముఖ్యత
   సి. జాబితాల సవరణకు రాష్ట్రాల అనుమతి అనవసరం
   **పై స్టేట్‌మెంట్లలో సరైనవి?**
   1) ఎ, బి, సి  2) ఎ, సి
   3) ఎ, బి  4) పైవేవీకావు
10. **కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంబంధాలను పరిశీలించి సరైన స్టేట్‌మెంట్‌ను ఎంచుకోండి?**
    1) రాష్ట్రాల బడ్జెట్– కేంద్ర ఫైనాన్స్ మంత్రి ఆమోదించాలి
    2) పన్ను వసూలు అధికారం కేంద్ర ప్రభుత్వానికే ఉంది
    3) పన్నుల పంపిణీ అధికరణ 280 ప్రకారం జరుగుతుంది
    4) రాష్ట్రాలు అన్ని సందర్భాల్లో కేంద్ర అనుమతితో రుణాలు తీసుకోవాలి
11. **రాజ్యాంగబద్ధ సంస్థలకు సంబంధించి సరిపోల్చండి.**
    ఎ. భారత ఎన్నికల సంఘం  1. పన్ను ధన పంపిణీ
    బి. యూపీఎస్‌సీ  2. వ్యయ గణన
    సి. ఆర్థిక సంఘం  3. అఖిల భారత సేవలు
    డి. కాగ్  4. ఎన్నికల పర్యవేక్షణ
    1) ఎ–4, బి–3, సి–2, డి–1
    2) ఎ–4, బి–3, సి–1, డి–2
    3) ఎ–1, బి–2, సి–3, డి–4
    4) ఎ–2, బి–1, సి–4, డి–3
12. **సమాఖ్య లక్షణాలను ప్రభావితం చేసే రాజ్యాంగ సవరణలను ఎవరు సవరిస్తారు?**
    1) పార్లమెంటు
    2) పార్లమెంటు, సుప్రీంకోర్టు
    3) రాష్ట్రాల శాసన సభలు
    4) రాష్ట్రాలు, పార్లమెంట్
13. **అత్యవసర అధికారాల సందర్భంలో కింది వాటిని పరిశీలించండి.**
    ఎ. కేంద్రం అధిక అధికారాలు కలిగి ఉంటుంది
    బి. రాష్ట్రాలు ప్రాథమిక హక్కులపై ప్రతిబంధం విధించవచ్చు
    **పై ప్రకటనల్లో సరైనవి?**
    1) ఎ  2) బి
    3) ఎ, బి  4) పైవేవీ కావు
14. **రాజ్యసభకు సంబంధించి కింది వాటిని పరిశీలించండి.**
    ఎ. రాష్ట్రాలకు ప్రాతినిధ్యం
    బి. రాష్ట్ర ఎమ్మెల్యేల ద్వారా ఎన్నిక
    పై వాటిలో సరికానివి?
    1) ఎ  2) బి
    3) ఎ, బి  4) పైవేవీ కావు
15. **ఏకీకృత ప్రభుత్వంలో కేంద్రం ద్వారా నిర్వహించే అంశాలు..**
    ఎ. విదేశీ వ్యవహారాలు  బి. రక్షణ
    సి. స్థానిక పాలన  డి. కరెన్సీ
    **సరైనవి గుర్తించండి.**
    1) ఎ, బి  2) ఎ, బి, డి
    3) ఎ, సి  4) పైవన్నీ
16. **ఏకీకృత ప్రభుత్వం అంటే ఏమిటి?**
    1) ఒకే ప్రభుత్వం ఉండటం
    2) రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రభుత్వాలు ఉండవచ్చు
    3) రెండు ప్రభుత్వాల మధ్య రాజ్యాంగ అధికారాల విభజన ఉండదు
    4) 2, 3
17. **కింది అధికరణలను జతపరచండి.**
    ఎ. అధికరణ 14  1. జీవించే స్వేచ్ఛ
    బి. అధికరణ 21  2. సమానత్వం
    సి. అధికరణ 51A  3. విధులు
    డి. అధికరణ 17  4. అంటరానితనం నిర్మూలన
    1) ఎ–1, బి–2, సి–3, డి–4
    2) ఎ–1, బి–2, సి–4, డి–3
    3) ఎ–1, బి–3, సి–4, డి–2
    4) ఎ–2, బి–1, సి–3, డి–4
18. **భారత సుప్రీంకోర్టుకు సంబంధించి కింది ప్రకటనలను పరిశీలించండి.**
    ఎ. అత్యున్నత న్యాయవ్యవస్థ
    బి. అప్పీలు తుది తీర్పు
    సి. సీనియారిటీ ఆధారంగా ప్రధాన న్యాయమూర్తిని నియమిస్తారు
    డి. రాష్ట్రపతి సలహా మేరకు ప్రధానమంత్రిని నియమిస్తారు
    **పై ప్రకటనల్లో సరైనవి?**
    1) ఎ, బి  2) ఎ, సి
    3) ఎ, బి, సి  4) ఎ, బి, సి, డి
19. **సుప్రీంకోర్టు అధికార పరిధికి సంబంధించి సరికాని ప్రకటనను గుర్తించండి.**
    ఎ. కేంద్రం, రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరిస్తుంది
    బి. న్యాయపరమైన సలహాలు ప్రధానమంత్రికి ఇస్తుంది
    1) ఎ  2) బి
    3) రెండు కావు  4) రెండు
20. **ప్రజా ప్రయోజన వ్యాజ్యంకు సంబంధించి కింది వాటిని పరిశీలించండి.**
    ఎ. న్యాయ వ్యవస్థకు సంబంధించింది
    బి. కార్యనిర్వాహక అధికారం
    సి. నేరుగా ప్రభావితం అయిన వ్యక్తి పిల్ దాఖలు చేయాలి
    డి. సమాజం కోసం ఎవరైనా పిల్ దాఖలు చేయొచ్చు
    **పై ప్రకటనల్లో సరైనవి ఏవి?**
    1) ఎ, డి  2) బి, సి
    3) ఎ, సి  4) ఎ, సి, డి
21. **కింది వాటిని జతపరచండి.**
    ఎ. సమానత్వం  1. అధికరణ 19
    బి. స్వేచ్ఛ  2. అధికరణ 14
    సి. పరిహారం  3. అధికరణ 32
    డి. మతం  4. అధికరణ 25
    1) ఎ–2, బి–1, సి–3, డి–4
    2) ఎ–1, బి–2, సి–3, డి–4
    3) ఎ–3, బి–2, సి–1, డి–4
    4) ఎ–1, బి–2, సి–4, డి–3
22. **కింది వాటిని సరిపోల్చండి.**
    ఎ. ఒకటో షెడ్యూల్  1. జీతాలు
    బి. రెండో షెడ్యూల్  2. పేర్లు
    సి. పదో షెడ్యూల్  3. భాషలు
    డి. ఎనిమిదో షెడ్యూల్  4. ఫిరాయింపు నిషేధం
    1) ఎ–3, బి–1, సి–2, డి–4
    2) ఎ–2, బి–1, సి–4, డి–3
    3) ఎ–1, బి–2, సి–3, డి–4
    4) ఎ–4, బి–3, సి–2, డి–1
23. **కింది వాటిని జతపరచండి.**
    ఎ. 42వ సవరణ  1. విద్యా హక్కు
    బి. 44వ సవరణ  2. ఆస్తి హక్కు
    సి. 86వ సవరణ  3. విధులు
    డి. 73వ సవరణ  4. పంచాయతీలు
    1) ఎ–2, బి–1, సి–4, డి–3
    2) ఎ–3, బి–2, సి–1, డి–4
    3) ఎ–1, బి–2, సి–3, డి–4
    4) ఎ–4, బి–3, సి–2, డి–1
24. **భారత రాజ్యాంగ భాగాలను జతపరచండి.**
    ఎ. III  1. ప్రాథమిక హక్కులు
    బి. IV  2. ఆదేశాలు
    సి. V  3. కేంద్రం
    డి. IX  4. పంచాయతీరాజ్
    1) ఎ–1, బి–2, సి–3, డి–4
    2) ఎ–2, బి–1, సి–4, డి–3
    3) ఎ–3, బి–4, సి–2, డి–1
    4) ఎ–4, బి–3, సి–2, డి–1
25. **రాష్ట్రపతుల కాలక్రమం గుర్తించండి.**
    ఎ. రాజేంద్రప్రసాద్  బి. అబ్దుల్ కలాం
    సి. రాధాకృష్ణ  డి. ప్రణబ్ ముఖర్జీ
    1) ఎ, బి, డి, సి  2) ఎ, డి, బి, సి
    3) ఎ, బి, సి, డి  4) ఎ, సి, బి, డి
26. **జతపరచండి.**
    ఎ. సర్కారియా  1. కేంద్ర రాష్ట్ర సంబంధాలు
    బి. బల్వంతరాయ్  2. పంచాయతీరాజ్
    సి. మండల్  3. వెనుకబడిన తరగతులు
    డి. స్వరణ్‌సింగ్  4. విధులు
    1) ఎ–2, బి–1, సి–4, డి–3
    2) ఎ–1, బి–2, సి–3, డి–4
    3) ఎ–1, బి–2, సి–4, డి–3
    4) ఎ–2, బి–1, సి–3, డి–4
27. **జతపరచండి.**
    ఎ. ద్రవ్య బిల్లు  1. ద్రవ్యబిల్లు కాదు
    బి. ఆర్థిక బిల్లు  2. 110 నిర్వచనం
    సి. రాజ్యాంగ సవరణ బిల్లు  3. సాధారణ మెజారిటీ
    డి. సాధారణ బిల్లు  4. ప్రత్యేక మెజారిటీ
    1) ఎ–2, బి–1, సి–3, డి–4
    2) ఎ–2, బి–1, సి–4, డి–3
    3) ఎ–1, బి–2, సి–3, డి–4
    4) ఎ–4, బి–1, సి–2, డి–3
28. **పార్లమెంటరీ నిబంధనలు వాటి అర్థాలను సరిపోల్చండి.**
    ఎ. గిలాటిన్  1. అత్యవసర విషయాలపై చర్చ
    బి. వాయిదా తీర్మానం  2. చర్చ లేని ఆమోదం
    సి. జీరో అవర్  3. సమావేశం రద్దు
    డి. ప్రొరోగ్  4. ముందస్తు నోటీసు అనవసరం
    1) ఎ–1, బి–2, సి–3, డి–4
    2) ఎ–2, బి–1, సి–3, డి–4
    3) ఎ–2, బి–1, సి–4, డి–3
    4) ఎ–3, బి–4, సి–2, డి–1
29. **ఆదేశ సూత్రాలను సరిపోల్చండి.**
    ఎ. 39(A)  1. గ్రామ పంచాయతీ
    బి. 40  2. ఉచిత న్యాయం
    సి. 44  3. పర్యావరణ రక్షణ
    డి. 48 A  4. సివిల్ కోడ్
    1) ఎ–1, బి–3, సి–4, డి–2
    2) ఎ–2, బి–1, సి–3, డి–4
    3) ఎ–3, బి–2, సి–1, డి–4
    4) ఎ–2, బి–1, సి–4, డి–3
30. **న్యాయ సంస్థలు ఉపయోగించే రిట్‌లను జతపరచండి.**
    ఎ. హెబియస్ కార్పస్  1. విధి నిర్వహణ
    బి. నిషేధం  2. కేసు బదిలీ
    సి. మాండమస్  3. అక్రమ నిర్బంధం
    డి. సెర్షియోరరి  4. అధికార పరిధి అతిక్రమించకుండా
    1) ఎ–3, బి–4, సి–1, డి–2
    2) ఎ–1, బి–2, సి–3, డి–4
    3) ఎ–2, బి–1, సి–4, డి–3
    4) ఎ–4, బి–3, సి–1, డి–2

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 3 | 3. 4 | 4. 1 |
| 5. 3 | 6. 3 | 7. 2 | 8. 4 |
| 9. 3 | 10. 3 | 11. 2 | 12. 4 |
| 13. 2 | 14. 4 | 15. 4 | 16. 4 |
| 17. 4 | 18. 3 | 19. 2 | 20. 1 |
| 21. 1 | 22. 2 | 23. 2 | 24. 1 |
| 25. 2 | 26. 2 | 27. 2 | 28. 3 |
| 29. 4 | 30. 1 | | |

ఆర్. అనీల్ నాయక్
విషయనిపుణులు
పాలిటీ
8247806807

